ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పోస్టల్ బ్యాలెట్

రెండో రోజూ ప్రశాంతం

- కృష్ణాజిల్లాలో 6,319 మంది వినియోగం
- ఎన్‌టిఆర్ జిల్లాలో 5,059 మంది

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్ రెండో రోజైన ఆదివారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. శనివారం తలెత్తిన చిన్నచిన్న సమన్వయ లోపాలను అధికారులు అధిగమించి రెండో రోజు ఎటువంట సమస్యా రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కృష్ణాజిల్లాలో ఆదివారం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,319 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రిసిడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వలు మినహా పోలింగ్‌లో ఇతర విధులు నిర్వహించే అధికారులకు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన (మిగతా 2లో)

కృష్ణాజిల్లాలో పోలైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలు

నియోజకవర్గం పేరు	ఆదివారం పోలైన ఓట్లు	శనివారం పోలైన ఓట్లు	మొత్తం పోలైన ఓట్లు
1.గన్నవరం	602	299	901
2.గుడివాడ	1075	490	1565
3.పెడన	600	212	812
4.మచిలీపట్నం	1317	783	2100
5.అవనిగడ్డ	1236	843	2079
6.పామర్రు	770	246	1016
7.పెనమలూరు	719	488	1207
మొత్తం	**6319**	**3361**	**9680**

ఎన్‌టిఆర్ జిల్లాలో పోలైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలు

పోలింగ్ కేంద్రం	ఆదివారం పోలైన ఓట్లు	శనివారం పోలైన ఓట్లు	మొత్తం పోలైన ఓట్లు
1.ఐజిఎంసి స్టేడియం, విజయవాడ	1756	1198	2954
2.తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ	327	---	327
3.జడ్‌పి గర్ల్స్ హైస్కూల్, తిరువూరు	612	558	1170
4.కెబిఎన్ కళాశాల, విజయవాడ వెస్ట్	250	321	571
5.పిబి సిద్ధార్థ ఆర్ట్స్‌అండ్ సైన్స్ మొగల్రాజపురం, విజయవాడ	541	510	1051
6.ఆర్ఒ ఆఫీస్, విజయవాడ సెంట్రల్	54	---	54
7.ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాల, విజయవాడ ఈస్ట్	263	497	760
8.లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, మైలవరం	---	520	520
9.ఆర్ఒ ఆఫీస్, మైలవరం	150	---	150
10.కెవిఆర్ డిగ్రీ కళాశాల, నందిగామ	509	494	1003
11.జడ్‌పి బాయ్స్ హైస్కూల్, జగ్గయ్యపేట	597	479	1076
మొత్తం	**5059**	**4577**	**9636**

నేడు మచిలీపట్నంలో సిఎం ఎన్నికల సభ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం రానున్నారు. ఈ మేరకు వైసిపి ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని మచిలీపట్నం టౌన్ వల్లూరి రాజా సెంటర్లో జరిగే ప్రచార సభలో సిఎం పాల్గొంటారు.

వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ

- ఒకరికి గాయాలు
- రెండు పార్టీల వారిపై కేసుల నమోదు
- దాచవరంలో పోలీస్ పికెట్ ఏర్పాటు

ప్రజాశక్తి - వీరులపాడు

ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈఘర్షణలో వైసిపి కార్యకర్త తలకు బలమైన గాయమైంది. సేకరించిన సమాచారం మేరకు...వైసిపి నందిగామ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఎన్నికల ప్రచార రథం కోసం దాచవరం గ్రామానికి చెందిన బెల్లపు సూరిబాబు తన ఆటోను ఏర్పాటు చేశాడు. దీన్ని జీర్ణించుకోలేని అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు రామిశెట్టి సుబ్బయ్య, రామిశెట్టి వెంకటకష్ణ, కామిశెట్టి తిరుపతమ్మ, కామిశెట్టి గోపి, కామిశెట్టి పుల్లమ్మ ఆదివారం ప్రచారం ముగించుకుని తన ఆటోను ఇంటికి తీసుకొస్తున్న సూరిబాబుపై రాళ్లతో దాడి చేశారు. దీంతో సూరిబాబు గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడిని శాసన మండల సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఓడిపోతామన్న ఉద్దేశంతో టిడిపి కార్యకర్తలు పల్లెల్లో ఘర్షణ వాతావరణం సష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరిబాబు కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. వైసిపి, టిడిపి కార్యకర్తల ఘర్షణ వ్యవహారంలో రెండు పార్టీల కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహాలక్షుడు తెలిపారు. సూరిబాబు ఫిర్యాదు మేరకు రామిశెట్టి సుబ్బయ్య, రామిశెట్టి వెంకటకష్ణ, కామిశెట్టి తిరుపతమ్మ, కామిశెట్టి గోపి, కామిశెట్టి పుల్లమ్మపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే రామిశెట్టి సుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లపు హరీష్, బెల్లపు సూరిబాబు, బెల్లపు లక్ష్మి, బెల్లపు నరేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

వడదెబ్బకు ఇద్దరు వృద్ధులు మృతి

ప్రజాశక్తి-వీరులపాడు

స్వరాజ్యం

సుశీలమ్మ

వడదెబ్బ తగిలి ఇద్దరు వృద్ధులు మరణించారు. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామంలో ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి. గ్రామానికి చెందిన కోటా సుశీలమ్మ (80) శనివారం వివరీతమైన వడగాల్పులకు అస్వస్థతకు గురైంది. దీంతో అర్ధరాత్రి 12 గంటల సమయంలో మరణించింది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన మేలుగులూరి స్వరాజ్యం (65) వడదెబ్బ తగిలి శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో మరణించింది. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

ప్రశాంతంగా నీట్ ...2లో

భూ భక్షకులు

... కథనం మధ్య పేజీలో

భారీగా అక్రమ మద్యం స్వాధీనం

- రూ.30 లక్షల తెలంగాణా మద్యం పట్టివేత
- ఐదుగురు నిందితుల అరెస్టు
- నందిగామలో గోవా మద్యం హల్‌చల్ !

అధికారులు పట్టుకున్న అక్రమ మద్యం

ప్రజాశక్తి - మైలవరం, రెడ్డిగూడెం, నందిగామ

ఎన్నికల వేళ భారీగా అక్రమ మద్యం రవాణా అవుతోంది. తెలంగాణా నుండి ఆంధ్రాలోకి వస్తున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లో భారీగా డంప్‌చేస్తున్న తెలంగాణా మద్యాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎస్ఇబి) పోలీసులు పట్టుకున్నారు. సుమారు 400 మద్యం కేసులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.30 లక్షల వరకూ ఉంటుందని అంచనా. మైలవరం మండలం అనంతరం,

నందిగామలో గోవా మందు

రెడ్డిగూడెం మండలం రంగాపురం పంచాయతీ శివారు రెడ్డికుంటలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనిని మైలవరంలోని ఎస్ఇబి కార్యాలయానికి తరలించారు. ఈసందర్భంగా ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సి.భార్గవ ఆదివారం మీడియాతో మాట్లాడారు. మద్యం అక్రమ మద్యం (మిగతా 2లో)

ప్రశాంతంగా నీట్

- 92 శాతం మంది విద్యార్థులు హాజరు

- ఎండ తీవ్రతతో అవస్థలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ) : దేశ వ్యాప్తంగా వైద్య కళాశాలల్లోని సీట్ల భర్తీకి సంబంధించి ఆదివారం నిర్వహించిన నీట్ - 2024 (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్) టెస్టు) నగరంలో ప్రశాంతంగా జరిగింది. పరీక్ష సందర్భంగా నగరంలోని ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. విద్యార్థులను పూర్తిస్థాయిలో తనిఖీలు చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాలను సిసి కెమేరాల ద్వారా పర్యవేక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగింది. విజయవాడ రీజియన్ సెంటర్‌లో మొత్తం 15,026 మంది విద్యార్థులకుగాను 92 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఎండ తీవ్రత కారణంగా పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించిన తర్వాత బయట వేచి ఉండేందుకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడంతో తల్లిదండ్రులు, బంధులు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

రెండో రోజూ ప్రశాంతం

ఫెసిలిటేషన్ సెంటర్లలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. గన్నవరంలో 602 మంది, గుడివాడలో 1075 మంది, పెడనలో 600 మంది, మచిలీపట్నంలో 1317 మంది, అవనిగడ్డలో 1236 మంది, పామర్రులో 770 మంది, పెనమలూరులో 719 మంది చొప్పున మొత్తం 6,319 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ మొదటి రోజు శనివారం పిఒలు, ఎపిఒ, మైక్రో అబ్జర్వర్లు 3,361 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారు. రెండు రోజుల్లో మొత్తం 9,680 మంది పోస్టల్ ఓటు వినియోగించుకున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రశాంతం

ఎన్‌టిఆర్ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతంగా జరిగింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం పరిశీలించారు. ఆదివారం జిల్లాలో మొత్తం 5,059 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శనివారం 4,577 మంది వినియోగించుకోగా, మొత్తం రెండు రోజుల్లో 9,636 ఓట్లు పోలయ్యాయి.

గాజుల శంకర్రావుకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావును అవనిగడ్డ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. ఆదివారం ఆయన శంకరా స్వగహానికి వెళ్లి ఆయన అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తిగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి రావాలని బుద్ధ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు మండలి రాజేష్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, గుడివాక శివరావు, దొంగల రాజు పాల్గొన్నారు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ

మోపిదేవి మండల పరిధిలోని కే కొత్తపాలెం గ్రామానికి చెందిన టిడిపి జనసేన కార్యకర్తలు వైసిపి పార్టీలో చేరారు. ఆదివారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఆ గ్రామానికి చెందిన టిడిపి వార్డు సభ్యుడు ఆరుంబాక పోతురాజు(రంగా), కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, దేవేంద్రరావుతోపాటు పది కుటుంబాల వారు పార్టీలో చేరగా వారికి కడవకొల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, వేకనూర్ ఎంపీటీసీ వర్రే నరేష్‌బాబు, పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొల్లాల మధుసూదన్‌రావు, కేజీ నాగేశ్వరరావు, బచ్చు నాగమల్లేశ్వరరావు(బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు పలువురి మద్దతు

ప్రజాశక్తి-అవనిగడ్డ

తెలుగు భాష తెలుగుజాతి తెలుగు సంస్కృతికి ప్రతినిధి మండలి బుద్ధ ప్రసాద్ అని, బుద్ధప్రసాద్‌ను పార్టీలకతీతంగా అసెంబ్లీకి పంపాలని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రతినిధులు అవనిగడ్డలో జనసేన, టిడిపి, బిజెపి ఓటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ను కలసి మద్దతు తెలిపారు. పార్టీలకతీతంగా తెలుగు భాషను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఆయనకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పూర్ణచంద్ర, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బో సురపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

వైసిపి అభ్యర్థి రమేష్‌బాబు రోడ్ షో

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు రెండో రోజు నాగాయలంక మండలంలో రోడ్ షో నిర్వహించారు. ఆదివారం నాగాయలంక నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి రోడ్ షో ప్రారంభించిన ఆయన ఒకపట్లవారిపాలెం, నగేగడ్డ, చోడవరం మీదగా అన్ని గ్రామాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈసారి కూడా తనను ఓట్లేసి గెలిపిస్తే సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా పూర్తిస్థాయిలో చేస్తామని హామీ ఇచ్చారు. అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా తనకు బందరు పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ శాసనసభ్యులు అంబటి శ్రీహరి ప్రసాద్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బోగాది వెంకట శేషగిరిరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు రోడ్ షోలో పాల్గొన్నారు.

రమేష్ బాబు కుటుంబ సభ్యులు ప్రచారం

సింహాద్రి రమేష్ బాబు కుటుంబ సభ్యులు అవనిగడ్డలోని ఏడో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రమేష్ బాబు కుమార్తెలు, వైసిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil(No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).

Name and address of Candidate : **ARUNA KUMARI PRATHIPATI** W/o. Prathipati Ravi Sankar, D.No. 4-144/A, GF-2, Spoorthi residency, High School road, Ramavarappadu, Vijayawada rural, Krishna dist, Andhra Pradesh – 521108.

Name of political party : Independent
(Independent candidates should write "Independent "here)

Name of Election : General Election 2024 for Legislative Assembly Andhra Pradesh

Name of Constituency : 71-Gannavaram Assembly Constituency

I **ARUNA KUMARI PRATHIPATI** (name of candidate) a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section (s) of /ets concerned and brief description of offence(s)
1	Satya Narayanapuram Police station	FIR No. 646/2017	Charge Sheet Not Framed	Fir No. 646/2017 Satyanarayanapuram Police station Sections 151 Cr.P.C
2	Not Applicable	NA	NA	NA
3	Not Applicable	NA	NA	NA

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of court & date(s) of orders(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

ARUNA KUMARI PRATHIPATI

INDIPENDENT

మొదటిపేజీ తరువాయి

భారీగా అక్రమ మద్యం స్వాధీనం

రవాణాపై పోలీసులు నిఘాను కట్టుదిట్టం చేశారు. ఎస్ఇబికి అందిన నిర్దిష్టమైన సమాచారం మేరకు మైలవరం మండలం అనంతరం గ్రామంలో ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు డంప్ చేసిన 150 మద్యం కేసులను ఎస్ఇబి ఎస్ఐలు, సిబ్బంది దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమచారం మేరకు రెడ్డిగూడెం మండలం రెడ్డికుంట గ్రామంలోని ఒక మామిడి తోటలో డంప్ చేసిన 250 మద్యం కేసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం తరలిస్తున్న ఒక అశోక్ లెల్యాండ్, షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో మద్యంతో సంబంధం ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు. వీరంతా రెడ్డిగూడెం మండలానికి చెందినవారే. భారీఎత్తున మద్యాన్ని పట్టుకున్న ఎస్ఐలను, సిబ్బందిని ఎస్ఇబి సూపరింటెండెంట్ భార్గవ అభినందించారు. ఈ దాడుల్లో ఎస్ఇబి సిఐ ఐ.నాగవల్లి, ఎస్ఐలు రమాదేవి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. నిందితులంతా టిడిపికి చెందిన వారు కావడం గమనార్హం.

నందిగామలో గోవా మద్యం పంపిణీ

నందిగామలో విచ్చలవిడిగా గోవా మద్యం పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఇప్పటికే అడపాదడపా రాత్రి సమయాల్లో కార్యకర్తలకు ఈ మద్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిసింది. వైసిపి, టిడిపి అభ్యర్థుల నామినేషన్ల దాఖలు సందర్భంగా జరిగిన ర్యాలీ అనంతరం ఈ మద్యం పంపిణీ జరిగినట్లు సమాచారం. పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ మద్యం పంపిణీ చేసేందుకు ఎక్కడిక్కడే నిల్వ చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే పంపిణీ అయిన ఈ మద్యం బాటిళ్లపై "గోవాలో మాత్రమే ఈ మద్యం అమ్మకం జరపాలి" అంటూ ముద్రించి ఉంది. రాయల్ క్వీన్ పేరు కలిగిన ఈ మద్యం బాటిల్ ఎంఆర్‌పి ధర రూ.26 అని, 2020లో తయారీ అని కూడా బాటిళ్లపై ముద్రించి ఉంది.

PUBLIC INFORMATION / PUBLIC NOTICE :: - Format C-1 :: Declaration about Criminal Cases

Name and Address of Candidate: SASIDHAR MAREEDU

Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party

Name Of Election : AP General Elections-2024.

Name of Constituency: 78, penamaluru assembly Constituency

I,Sasidhar Mareedu a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:

Sl.No	Pending Criminal cases			Details about cases on Conviction For criminal of Offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Act Concerned and Brief description of offence(s)	NameofCourt&Date(s)ofOrder(s)	DiscriptionofOffence(s)&Punishment imposed
1	II Addl. District-cum-metropolitan Sessions Judge, Vijayawada	CrNo.117/16, Machavaram P.S. Pending.	Sec384,385,386,450, 452,506 r/w 34 of IPC & Punishment for extortion, Puting person in fear of injury in order to commit extortion , Extortion by putting person in fear of death or grievous hurt ,House treapass in order to commit offence punishable with imprisonment for life ,House-trespass after preparation for hurt ,assault or wrongful restraint, Criminal Intimation and Common intention .	Not Applicable	Not Applicable

ఆలోచించి మంచి వారికి ఓటు వేయాలి

● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మాట్లాడుతున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు : కుటుంబ సభ్యులందరూ కలిసి ఆలోచించి మంచి వారికి ఓటు వేయాలని, కులం, మతం, ప్రాంతం, ధనం ప్రధానం కాకూడదని తాత్కాలిక ప్రయోజనాలు చూడకుండా గుణవంతులకు ఓటు వేయాలని, వేయించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ లో జరిగిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్యనాయుడు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధం అని, దీనిని ఎవరూ దుర్వినియోగం చేయవద్దని అన్నారు. మరీ ముఖ్యంగా యువత తాము తప్పనిసరిగా ఓటు వేయడమే కాకుండా తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులందరూ ఓటు వేసి వేయించేలా చూడాలని సూచించారు. ఎన్నిల సమయంలో ఓటుకు ఇంత ఇస్తాం, అంత ఇస్తాం అంటూ ప్రలోభాలకు గురిచేసే పని మొదలైందని, అని దానిని అర్థం చేసుకుని ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతంగా ఆలోచించి మంచి వ్యక్తులకు ఓటు వేయాలన్నారు. మంచివారిని గెలిపిస్తే మంచి ప్రభుత్వం వస్తుందని, మంచి ప్రభుత్వం తోనే మంచి చట్టాలు వస్తాయని, మంచి పథకాలు వస్తాయన్నారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పూర్వ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సెక్రటరీ జనరల్ రామాచార్యులు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

ముద్దరబోయిన ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి 160 స్థానాలు తథ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వర రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం జక్కుల నెక్కలం గ్రామంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో ఆదివారం పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళ శక్తి పథకంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరిచేందుకు మేనిఫెస్టోలో హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝన్సీ, టిడిపి నాయకులు సర్నాల బాలాజీ, ప్రసాదంపాడు సర్పంచ్ బెనర్జీ , గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కాట్రూ అప్పారావు, కాట్రూ శ్రీనివాస్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ పిల్లగల్ల శ్రీను పాల్గొన్నారు.

గన్నవరంలో రెండో రోజు 602 పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గన్నవరం : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సిబ్బంది వినియోగిం చుకున్నారు. సంబంధించి ఎన్నికల డ్యూటీ వేసిన ఇతర పోలింగ్ సిబ్బంది కేటగిరిలో ఉన్న సచివాలయం ఉద్యోగస్తులు, అంగన్ వాడి సిబ్బంది, పిఏసిఎస్ సిబ్బంది, జలవనరుల శాఖ సిబ్బంది మొత్తం మొత్తం 730 మందికి సంబంధించి పోలింగ్ జరిగింది. ఈ 730 మంది గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు సంబంధించి ఓటర్లుగా ఉన్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం తహసీల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ లు కె.షఫి కుమార్, జి.శ్రీలత, ఏ.ఎస్.ఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగులు

పేదలకు అండగా ఉంటాం : వంశీ

ప్రచారం నిర్వహిస్తున్న వల్లభనేని వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : పేద వర్గాలకు అండ వైఎస్సార్ సీపీ జెండా అని వంశీ అన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని రామవరప్పాడు,ప్రసాదంపాడు,గ్రామాల్లో విస్తతంగా ఆదివారం పర్యటించారు. ఎన్నికల మేనిఫెస్టోని ఇంటింటికీ తీసుకువెళ్లి ఎన్నికల ప్రచారం సాగించారు. 58 నెలల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వంశీ వివరించారు. ఆయా కుటుంబాలకు జరిగిన సంక్షేమాన్ని వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో జరిగిన సభల్లో వంశీ మాట్లాడుతూ... సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేసిందన్నారు. సచివాల యాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా పాలనను గ్రామ స్థాయికి తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ దేనని పేర్కొన్నారు. అన్ని వర్గాలకూ సత్వరమే ప్రజా సేవలు సమర్థంగా అందేలా ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలను చేరువ చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఘన విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కూటమికి తగిన గుణపాఠం చెప్పాలి.. మాయమాటలతో, మోసపూరిత వాగ్దానాలతో కూటమి ప్రజల్లోకి వస్తోందని, ప్రజలు విశ్వసించవద్దని విజ్ఞప్తిచేశారు. పార్టీ నాయకులు కొమ్మ కోట్లు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : తాను గుడివాడలోనే పుట్టానని, చచ్చిన బతికిన ఇక్కడే అని, కొడాలి నాని అనవసర స్టేట్‌మెంట్లు మాని ఒక్క బూత్‌లో నైనా తనపై మెజార్టీ తెచ్చుకోవాలని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము చాలెంజ్ చేశారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని తన స్వగృహం వద్ద గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు సర్పంచ్ జ్యోతి, వార్డు మెంబర్లు రాజులపాటి దుర్గాభవానీలకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాములు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గ్రామాల భవిష్యత్తు కోసం అనేకమంది ప్రజాప్రతినిధులు టిడిపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, వెల్లంకి ఉమాశంకర్, వీరమాచినేని శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెనిగండ్ల

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-కోడూరు : ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కోడూరు మండలంలో విస్తతంగా ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదు, ఆరు వార్డులో కోడూరు మండల టిడిపి, జనసేన, భాజపా నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. అవనిగడ్డ నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని కోరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివా సరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడుగు నాగబాబు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయ లంక మండలం దీన దయాళపురం గ్రామస్తులు గత మూడు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను అవనిగడ్డ ప్రముఖ పారిశ్రా మికవేత్త వికుర్తి శ్రీనివాసరావు పరిష్కరించారు. పుల్లయ్య గారి దిబ్బ గ్రామం నుంచి వచ్చే మంచినీటి పైపు లైను పూర్తిగా దెబ్బతిని పోవడంతో పాటు మోటర్లు పాడైపోవడంతో గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయింది. తమ సమస్య గురించి ప్రజాప్రతినిధులకు అధికారులకు రాజకీయ పార్టీలకు చెప్పుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇటీవల తీర గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంలో శ్రీనివాస్ దష్టికి గ్రామస్తులు సమస్యను తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన శ్రీనివాస్ పైపులైను పునరుద్ధరణ మోటర్లు మరమ్మతులు చేయించేందుకు ముందుకు వచ్చారని గ్రామస్తులు తెలిపారు. పైప్ లైన్ పునరుద్ధరణ మోటార్లు మరమ్మతులు పూర్తికాగా ఆదివారం శ్రీనివాస్ మంచినీటి సరఫరాను లాంఛనంగా ప్రారంభించారు. తీర గ్రామాల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తీవ్ర తాగునీటి ఎద్దడి ఉన్న నాగాయలంక కోడూరు మండలాల్లో తీర గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు తన వంతు కషి చేస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

మంచినీటి సరఫరా ప్రారంభించిన శ్రీనివాసరావు

జమీందరు చిత్రపటానికి పూలమాల వేస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వాతంత్రానికి పూర్వమే చల్లపల్లి జమిందారులు స్థాపించిన ఎస్ఆర్‌వైఎస్.పీ జూని యర్ కళాశాల ఈ ప్రాంత విద్యా అభివద్ధిలో కీలక పాత్ర పోషించిందని విశ్రాంత ఉపాధ్యాయులు తెలిపారు. 1991-92 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. తొలితగా చల్లపల్లి పూర్వపు జమిందారు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సమావేశం అనంతరం గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించారు.

ప్రసాద్ ప్రహ్లాద్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న అర్చకుడు

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారిని ఎలక్షన్ అబ్జర్వర్ అంకునూరు ప్రసాద్ ప్రహ్లాద్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రములను, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. అలానే అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 20వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబళ్లను తీర్చుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎస్సై జి సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం దంటగుంట్ల, చిరివాడ, వీరవల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, దయాల రాజేశ్వరరావు, చిరుమామిళ్ళ సూర్యం, పుట్టా సురేష్, లంకా సురేంద్ర బెనర్జీ, లంకా అజయ్, గుండపనేని ఉమా వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
సోమవారం
6 మే 2024

పోస్టల్ బ్యాలెట్‌పై సందేహాలకు ఫోన్ నెంబర్ల ఏర్పాటు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పోస్టల్ బ్యాలెట్ సమాచారం పై ఏదైనా సందేహాలు ఉన్నా కింది నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి కలక్టర్ డికె బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసు -9030442275 ,మెడికల్ - 9705351134 ఎపిఆర్‌టిసి- 9440449840, అత్యవసర శాఖలు-8106653305, ఇతర అన్ని శాఖలు - 9494934282 అలాగే గన్నవరం 9885970848, గుడివాడ 9676993147, పెడన 553125124, మచిలీపట్నం 90100 21 352 , అవనిగడ్డ 7981826714, పామర్రు 998934 7699, పెనమలూరు 9966485895, నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో అధికారులతో సమావేశమై ప్రధాని పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 8వ తేదీ సాయంత్రం ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకుని విజయవాడ బయలుదేరి వెళతారని, విజయవాడ పర్యటన అనంతరం తిరిగి గన్నవరం విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారని అన్నారు. ప్రధాని భద్రత ఏర్పాట్లు, కాన్వాయ్ , జిల్లా పరిధిలో ప్రధాని పర్యటించే రోడ్డు మార్గంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి వివిధ శాఖల జిల్లా అధికారులతో చర్చించి, ఆమేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో నిబంధనలు మేరకు కాన్వాయ్ వాహనాలు ఏర్పాటు, ప్రధాని పర్యటన మార్గంలో అవసరమైన చోట్ల బ్యారి కేడింగ్ ఏర్పాట్లు చేయాలని, అగ్ని మాపక పరికరాలతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయంలో లైఫ్ సపోర్ట్ వైద్య సదుపాయాలతో ఆధునిక అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో, పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితులలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య శాఖ అధికారులు ఆదేశించారు. విమానాశ్రయంలో వివిఐ లాంజ్ లో చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. గన్నవరం విమానాశ్రయ డైరెక్టర్ ఎం ఎల్ కె రెడ్డి, గుడివాడ ఆర్డీఓ పి. పద్మావతి డి ఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ జె గీతా బాయి, డిటిసి సురేందర్ సివిల్ సప్లై స్ డి.ఎం తోట సతీష్, ఆర్ అండ్ బి డిఈ బలరాం పాల్గొన్నారు.

భూ భక్షకులు...

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో భూ భక్షకులు రాజ్యమేలుతున్నారు. చివరికి స్వాతంత్ర్య సమరయోధుల భూములను సైతం వదలకుండా కబ్జాకు భూ బకాసురులు యత్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. ఒకానొక దశలో ప్రజలు తమ స్థలాలు కబ్జాకు గురయ్యాయో లేదో పరుగుపరుగున వెళ్లి చూసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. దీనికి గతంలో ఇందిరానాయక్ నగర్‌లో చోటుచేసుకున్న భూకబ్జా ఘటనే ఉదాహరణ. కండ్రిక, రాజీవ్‌నగర్ వంటి చోట్ల నగర పాలక సంస్థకు చెందిన కామన్ సైట్లపై కన్నేసిన నేతలు వాటాలు వేసి మరీ పంచుకునేందుకు ప్రయత్నించారు. కొందరు అమాయకులను సైతం పావులుగా వాడుకుని అవకాశం ఉన్న మేరకు దండుకునేందుకు చూశారు. విషయం బయటకు పొక్కడంతో నగరపాలక సంస్థ అధికారులు ఆయా కట్టడాలను కూల్చివేసి స్థలాలు కబ్జాకు గురి కాకుండా కాపాడుకోవాల్సి వచ్చింది. టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంఎల్ఎ బొండా ఉమా.. ఏకంగా ఓ స్వాతంత్ర్య సమరయోధుని భూమినే కబ్జా చేసేందుకు ప్రయత్నించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈవ్యవహారంలో అప్పటి విజయవాడ అర్బన్ తహశీల్దారు ఆర్.శివరావు బలిపశువయ్యారు. ఈ కేసులో ఇరుక్కుని జైలుపాలయ్యారు. భూ కబ్జాలకు పాల్పడిన నేతలు మాత్రం యథేచ్ఛగా తిరుగుతున్నారు. .

స్వాతంత్ర్య సమరయోధుని భూమి విషయంలో అప్పటి 47వ డివిజన్ కార్పొరేటర్, ఇటీవల వైసిపిలో చేరిన గండూరి మహేష్... అవ్వుకోసం తన వద్దకు వచ్చిన కృష్ణలంకకు చెందిన రామిరెడ్డి కోటేశ్వరరావు అనే వ్యక్తి పేరుతో స్వాతంత్ర్య సమరయోధుని భూమిని రిజిస్ట్రేషన్ చేయించారు. కోటేశ్వరరావుకు అవ్వు ముట్టినట్టు సంతకాలు చేయించుకున్న పేపర్లను రిజిస్ట్రేషన్ కోసం వాడారు. ఆ తర్వాత కోటేశ్వరరావు నుండి అప్పటి ఎంఎల్ఎ బొండా ఉమా భార్య సుజాత కొనుగోలు చేసినట్టు పత్రాలు సృష్టించారు. విషయం తెలుసుకున్న స్వాతంత్ర్య సమరయోధుని వారసులు తాము ఆ భూమిని ఎవరికీ విక్రయించలేదని, ఫోర్జరీ సంతకాలు సృష్టించి తమ భూమిని కబ్జా చేశారని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో సిబిసిఐడి అధికారులు రంగంలోకి దిగారు. విచారణలో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అవ్వు కోసం వెళ్లిన తనను మోసం చేసి తన పేరుతో స్వాతంత్ర్య సమరయోధుని భూమిపై జనరల్ పవర్ ఆఫ్ అగ్రిమెంట్ (జిపిఎ) చేసుకున్నట్టు పత్రాలు సృష్టించారని రామిరెడ్డి కోటేశ్వరరావు 2017 ఫిబ్రవరి 16న అప్పటి పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్‌ను స్వయంగా కలిసి ఫిర్యాదు చేశాడు. అంతేగాక అప్పటి ఎంఎల్ఎ బొండా ఉమా, అప్పటి కార్పొరేటర్ మహేష్ నుండి తనకు ప్రాణహాని ఉందని, హైకోర్టు ఆదేశించింది. అయినా ఎటువంటి స్పందన లేకపోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు నమోదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి కృష్ణలంక సిఐ చంద్రశేఖర్ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వెంటనే కోర్టుకు హాజరవ్వాలని కోరింది. కానీ ఆ తరువాత కేసు ముందుకు సాగలేదు.

- ఆక్రమణలకు చిరునామాగా 'సెంట్రల్'
- ముందుకు సాగని స్వాతంత్ర్య సమరయోధుని భూ కబ్జా కేసు
- ఇదే కేసులో జైలుకెళ్లిన అప్పటి తహశీల్దారు
- మాజీ ఎంఎల్ఎ బొండాపై ఆరోపణలు

బొండా ఉమాపై ఆరోపణలు

సెంట్రల్ నియోజకవర్గంలోని బుడమేరు వంతెన వద్ద ఉంటున్న కేశిరెడ్డి సూర్యనారాయణ అనే స్వాతంత్ర్య సమరయోధునికి చెందిన భూమి కబ్జాకు ప్రయత్నించిన వ్యవహారంలో అప్పటి సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమా సూత్రధారిగా ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. తనకు రక్షణ కల్పించాలని కోరాడు. పోలీసులు స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో అప్పటి ఎంఎల్ఎ బొండా ఉమా భార్య సుజాత, అప్పటి కార్పొరేటర్ గందూరి మహేష్, గందూరి శ్రీరామ్, మాగంటి బాబుతోపాటు 9 మందిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీని, విజయవాడ పోలీసు కమిషనర్‌ను, కృష్ణలంక పోలీసులను తహశీల్దార్ ఆదేశించారు. అయినా ఈ తహశీల్దార్ తమపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ భూమిని 2016లో అబ్బుల్ మస్తాన్, కోటేశ్వరరావు అనే వ్యక్తులకు చెందినదిగా చూపుతూ అప్పటి విజయవాడ అర్బన్ తహశీల్దార శివరావు అడంగల్ మార్పునట్టు అప్పట్లో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు ఆయన ఇంటిపై చేసిన దాడుల క్రమంలో వెల్లడించారు. ఇందుకు ప్రతిఫలంగా 75 సెంట్ల భూమిని శివరావు తన బావమరిది పేరుపై జిపిఏ చేసుకున్నారని ఏసిబి విచారణలో వెల్లడైనట్లు తెలిసింది.

గన్నవరంలో మంచినీళ్ల ప్రాయంలా డబ్బు పంపిణీ

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి, టిడిపిలు ఎన్నికల ప్రచారంలో డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థులకు కూడా కేవలం డబ్బే కొలమానంగా మారింది. పోస్టల్ బ్యాలెట్ల ఓట్లకు బక్కొక్కరికి రూ.2,500 నుంచి రూ.3 వేల వరకూ పంపిణీ చేసినట్లు తెలిసింది. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు రూ.5 వేల వరకూ ముట్ట చెబుతున్నట్లు తెలిసింది. ఎవరైనా డబ్బులు వద్దంటే ఏకంటెట్ల పొట్టం కట్టి వారి ఇళ్లలో పెట్టి వెళ్లిపోతున్నారని తెలిసింది. ఈపరిస్థితుల్లో నిజాయితీగా ఉండే ఓటర్లు ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. అయితే కొంతమంది ఫోన్ చేసిమరీ డబ్బులు పనులు చేస్తున్నారని సమాచారం. ఓటుకు రూ.3 వేలు ఇవ్వాలని బేరాలకు దిగుతున్నట్లు తెలిసింది. డబ్బు పంపిణీతోపాటు సామాజిక వర్గం, పలుకుబడి, గుణగుణాలను కూడా ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిసింది. వైసిపి, టిడిపి అభ్యర్థులు ఇద్దరూ పాతవారే. అయితే వారిద్దరూ పార్టీలు మారడంతో పోటీ తీవ్రమైంది. ప్రస్తుతం గన్నవరంలో 34 మంది నామినేషన్ వేయగా, 12 మంది చివరకు రంగంలో ఉన్నారు. వీరిలో ముగ్గురు గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు కాగా, మిగిలిన తొమ్మిది మంది స్వతంత్ర, ప్రాంతీయ అభ్యర్థులు ఉన్నారు. అయితే స్వతంత్ర అభ్యర్థులను వైసిపి, టిడిపిలు తమ అవసరాల నిమిత్తమే రంగంలోకి దింపాయన్న ప్రచారం జరుగుతోంది. ప్రతి అభ్యర్థికీ బూత్ ఏజెంట్లను పెట్టుకోవడానికి, పోలింగ్ రోజున నియోజకవర్గ బూత్‌స్థాయి పరిశీలనకు, ఓట్ల లెక్కింపు సరళి అంచనాకు స్వతంత్రులను వినియోగించుకోవచ్చు. నామినేషన్ రోజు నుంచి ఈ రెండు పార్టీల అభ్యర్థులు ప్రతి గ్రామంలో కనీసం 30 మంది చొప్పున 2 వేల మంది రోజువారీ ప్రచారంలో ఉన్నారు. వీరు తమ తమ పార్టీల జెండాలను భుజాన వేసుకుని వీధుల్లో తిరుగుతూ అభ్యర్థుల గెలుపుకోసం కష్టి చేస్తున్నారు. పాఠశాలలకు సెలవులు కావడంతో విద్యార్థులతోపాటు వయోవద్ధులనూ ప్రచారానికి వినియోగిస్తున్నారు. వీరిని ఒకచోట గుమ్మిగూడించి హాజరుపట్టిని గ్రూపు లీడర్ నిర్వహించడం రోజూ ఉదయం, సాయంత్రం జరుగుతోంది. మండువెండలో సైతం ప్రచారానికి వినియోగించుకున్న వీరికి రోజుకు రూ.300 నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలి సింది. వార్డు ఇన్చార్జుల సా యంతో వీరిని సమన్వయం చేసుకొని రోజు 5 వేల నుండి 10 వేల మంది ఓటర్లను కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఇంటింటి ప్రచారానికి వైసిపి, టిడిపిలు లక్షల్లో పైగా ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. మద్యానికి కూడా లక్షల్లోనే వెచ్చిస్తున్నట్లు తెలిసింది. ఈ రెండు పార్టీలు కోట్లలోనే ఖర్చు చేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

బిజెపి దాని మద్దతు పార్టీలను ఓడించాలి

- సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

బావుల్లపాడులో ప్రచారం చేస్తున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం : దేశంలో లౌకికవాదానికి గొడ్డలి పెట్టుగా మారిన మోదీ ప్రభుత్వానికి, ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన రాష్ట్రంలోని ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. ఇండియా వేదిక సిపిఐ ఆమ్ ఆద్మీ కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు బావుల్లపాడు మండలంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. సిపిఎం బావుల్లపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అధ్యక్షతన పలుచోట్ల జరిగిన సభల్లో వెంకటేశ్వరరావు మాట్లాడారు. బావుల్లపాడు మండలంలో అనేక గ్రామాల్లో అభివృద్ధి మందగించిందని, రైతులు కూలీల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా మీడియాను చెప్పుచేతల్లో పెట్టుకున్న మోదీ ప్రభుత్వం ఈసారి ఎన్నికల్లో 400 సీట్లు సైగా తాము గెలుస్తామని గొప్పలు చెప్పుకుంటుందని, కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్న విషయం ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. మోదీ ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కూడా దేశ ఆర్థిక విధానాలు, నిరుద్యోగం వంటి అంశాలపై మాట్లాడటంలేదని, కేవలం మతాల మధ్య చిచ్చు పెట్టడానికే ఆయన వ్యాఖ్యలు పరిమితమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేసిన పోరాటాలను తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే ఇండియా వేదిక గెలువు ఒక్కటే మార్గమని, ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. డెల్టా షుగర్స్, పేదలకు ఇళ్ల స్థలాలు, పోలవరం కాలువ నిర్వాసితులు, ఉపాధి కూలీల సమస్యపై సిపిఎం సమరశీల పోరాటాలు చేసిందని చెప్పారు. మచిలీపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళీ ఆంజనేయులు, కొండ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్, ఆరుగొలను, పెరికిడు, సిపిఎం గ్రామాల్లో ప్రచారం ఉధృతంగా సాగింది. మహిళలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తెచ్చారు. హనుమాన్ జంక్షన్ లో ముఠా కార్మికుల నుంచి మంచి స్పందన లభించి చింది. ఎర్ర జెండాకు మేం తోడుగా ఉంటామని వారు ప్రకటించారు.

ఆలోచింపజేస్తున్న కూరూపాలు

ఏ బాబు... మోడీబాబుకు ఓటేస్తే రాజ్యాంగం మారిపోద్ది.. సంపద గుజరాతీయుల గుప్పిట్లోకి వెళ్లిపోద్ది.. అంటూ ప్రదర్శించిన రాజకీయ గారడీ సూపర్ లను విశేషంగా ఆలోచిం చేస్తోంది. కళ కళ కోసం కాదు ప్రజల కోసం... ప్రజల్ని చైతన్య పరచడం కోసం.. అంటూ ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామాల్లో రాజకీయ గారడి, వీధి నాటికలు,పాటలతో.. ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు. బీజెపి దాని మద్దతు పార్టీలకు ఓటు వేస్తే ఏ జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నారు.. గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి కళ్ళ వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ.. గత పది రోజులుగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ కళారూపాలతో అందర్నీ ఆలోచిం చేస్తున్నారు. ప్రచారాన్ని ఉధతం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే బీజెపిని నిలువరిస్తారని ప్రచారం నిర్వహిస్తున్నారు. కే. కొండల బాబు, కే ప్రభుదాసు,జి ప్రవీణ్ ఎం సందేశ్, తంగిళ్ళమూడి సన్నీ, ఎస్ సిద్దు, చైతన్య సిపాహ్ వంశీకృష్ణ,ఎస్ నాగేశ్వరరావు, పీరాజు పేతరు సుజాత, నాగరాజు,ఎస్కే కాసిం పలువురు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడే నేతలను ఎన్నుకోండి

- సిపిఎం 'సెంట్రల్' అభ్యర్థి బాబూరావు

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : ప్రజాసమస్యలపై పోరాడే నాయకు లను ఎన్నికల్లో ఎన్నుకోవాలని ఇండియా వేదిక బలపరిచిన విజయవాడ సెంట్రల్ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. ఆదివారం నందమూరి నగర్, సాయిబాబా గుడి వద్ద నుండి రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బిజెపి, టిడిపి, వైసిపి పార్టీలను ఓటు ద్వారా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. విజయవాడ అభివృద్ధికి ఏం చేశారని నాయకులు ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. గతంలో టిడిపి ప్రభుత్వం మెడోత్ కలిసి అమరావతి పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. రాష్ట్రానికి రాజధాని కట్టకుండా గ్రాఫిక్స్ చేసి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు మూడు రాజధానులతో మూడు ముక్కలాట ఆడుతుందన్నారు. టిడిపి, వైసిపిలకు ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రజలందరూ ఆలోచించి మంచివారికి ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు పేదల పక్షాన పనిచేసే నాయకులను, పిలిస్తే పలికే నాయకులను ప్రజల కోసం పోరాడే వ్యక్తులను ఎన్నుకోవాలని, దాని కోసం సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్‌రావు, కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణరావు, అధ్యక్షులు కె.దుర్గారావు, ఆంధ్ర మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సెపాచ్ బాబూరావు

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం : అందే

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం లోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి పాదయాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలం లోని కొత్తపేట, రామకోటిపురం, తిప్పనాలెం, రామచంద్రపురంతో పాటు అవనిగడ్డ లోని సీతయలంక ఎనిమిదవ వార్డు వరకు పాదయాత్ర ద్వారా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రత్యేక హోదా, నిరుద్యోగ సమస్య పోలవరం పూర్తి కావాలన్నా పేదవారు ప్రతి ఇంటికి 5000 రూపాయలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగాలన్న సిపిఎం సిపిఐ ఆమ్ ఆద్మీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బందరు పార్లమెంట్ అభ్యర్థిగా గొల్లు కృష్ణ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా తనకు హస్తం గుర్తపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు అందే లెనిన్‌తోపాటు పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రచారం నిర్వహిస్తున్న అందే శ్రీరామ్‌మూర్తి

తమిరిశలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

నందివాడలో వెనిగండ్ల రాము ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజక వర్గంలో అరాచకత్వానికి తెరలో ముగింపు పలుకుదామని గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం నందివాడ మండలంలో వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, డాక్టర్ మాగంటి శ్రీనివాసరావులతో కలిసి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా మండలంలోని తమిరిశ, దండిగానుపూడి, మోటూరు, అనమనుపూడి, శంకరంపాడు, పోలుకొండ, ఇలపర్రు, లక్ష్మీ నరసింహపురం, రుద్రపాక, గాజులపాడు గ్రామాల్లో వెనిగండ్ల రాము ప్రచారం చేసారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైసాచ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం ఆదివారం సైదేపూడి, దొండపాడు, శ్రీకాశావిస్తానీ, మోటూరులలో నిర్వహించారు. ఈ నెల 13వ తేదిన జరిగే పోలింగ్‌లో అందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తమ గ్రామాలకు విచ్చేసిన ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొడాలి నానిలకు పూల వర్షం కురిపిస్తూ ఆహ్వర్యు స్వాగతం పలికారు. వైసాచ మండలాధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎంపీపీ గద్దె పుష్పాంజలి, జడ్పీటీసీ గొళ్ల కృష్ణ, వైసీ ఎంపీపీ బద్దు నాగమల్లేశ్వరి, సచివాలయాల కన్వీనర్ కారే జోసెఫ్, సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు మరో అవకాశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 4, 5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోలేని ఉద్యోగులు ఈనెల 6వ తేదీన ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటన తెలిపారు .కొంతమంది పి ఓ లు, ఏపీవోలు, సూక్ష్మ పరిశీలకులు ఓపిఓలు ఈ నెల 4, 5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోలేదని అటువంటి వారు ఈనెల 6వ తేదీన ఆయా నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అభ్యర్థుల ప్రచారం ఉధృతం

ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక భజన మందిరం వద్ద రెండు వారాలుగా పాఠశాలకు మజ్జిగ పంపిణీ కొనసాగు తోంది. స్థానిక ఆర్య వైశ్యులు కొల్ల నాగేశ్వర రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రోహిణి కార్తె ముగిసే వరకు కొనసాగనున్నట్లు కొల్లా కృష్ణకుమారి తెలిపారు. ఈ పంపిణీ విడతల వారీగా దాతలు సహకారం ఉన్నట్లు సమాచారం.

గంపలగూడెంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో

వన్‌టౌన్ హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

వన్‌టౌన్ : గత నాలుగు వారాల నుంచీ ప్రతి ఆదివారం దాహా ర్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ ఐదో వారం కూడా ప్రజలకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఐదో ఆదివారం వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కోశాధికారి ఎం.రవికుమార్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ మరో రెండు నెలల వరకూ ఇలా ప్రతివారం మజ్జిగ పంపిణీ చేస్తూనే ఉంటామని చెప్పారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, సీనియర్ సభ్యులు ఎం.బాలసూర్యనారాయణ, ఎం శ్యామల, పి.సతీష్ కుమార్, ఇమ్మడి భార్గవ్ తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

విస్సన్నపేటలో...

విస్సన్నపేట : స్థానిక మండల కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివబాజీ ఆధ్వర్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా అభినందన పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి బద్రీనాథ్, శ్యామ్, సంతూర్ బాలు, యశోద సుందరావు, నాగుబండి రాఘవేంద్ర కృష్ణ, గంధం వెంకటేశ్వరావు, భువనేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రుల చరిత్ర' పుస్తకం పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నందిగామలో ఆదివారం గ్రూప్ -2 ప్రిలిమ్స్ క్వాలిఫై ఐ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు కృష్ణ - గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రచురించిన 'ఆంధ్రుల చరిత్ర' పుస్తకాన్ని అభ్యర్థులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యుటిఎఫ్ నందిగామ మండల శాఖ అధ్యక్షులు ఎం.వి.ఎస్.ఎన్ బెనర్జీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ యుటిఎఫ్ సామాజిక స్పృహలో భాగంగా, నిరుద్యోగ అభ్యర్థులకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. లక్ష్మణరావుతో నందిగామలో గ్రూప్ -2 అవగాహన సదస్సు నిర్వహించడం వారి సలహాలు మీదకు చదువుకొని ప్రిలిమ్స్ క్వాలిఫై ఐ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పుస్తకానికి సంబంధించిన రెండు కాపీలను నందిగామ లైబ్రరీకి కూడా అందజేసినట్లు తెలిపారు. లైబ్రరీలో ఈ పుస్తకాన్ని చదవొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందిగామ మండల ప్రధాన కార్యదర్శి చిన్నం నరసరావు, ట్రెజరర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి నాగుల మీరా, దేవర శ్రీనివాసరావు, మహేశ్వర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రుల చరిత్ర పుస్తకాన్ని అందజేసిన దృశ్యం

కమ్యూనిస్టులను ఆశీర్వదించండి

- బాప్టిస్టు చర్చి పెద్దలకు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతదేశ లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా వేదికను ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టులను ఆశీర్వదించాలని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి ఇండియా వేదిక బలపరిచిన సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రైజర్‌పేట తెలుగు బాప్టిస్టు చర్చి పెద్దలతో జల్లి విల్సన్, జి.కోటేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ బాప్టిస్టు సంఘంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని, ఇక్కడి ప్రజలతో గల ఆత్మీయ సంబంధాలను గుర్తుచేసుకున్నారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి 2004లో కాంగ్రెస్, సీపీఎం మద్దతుతో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ నాసర్‌వలీని అందరూ ఆశీర్వదించి 30వేల ఓట్లతో గెలిపించారని గుర్తుచేశారు. నేడు మోడీ చెబుతున్న డబుల్ ఇంజిన్ సర్కార్ 2004లోనే కమ్యూనిస్టుల సహకారంతో కేంద్రంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని తెలిపారు. నాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి, కేంద్రంలో సోనియా గాంధీ ఆశీస్సులతో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి అయ్యారని, అనేక మంచి పనులు చేశారని పేర్కొన్నారు. నేడు మళ్లీ అదే తరహాలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి ఇండియా వేదికగా ఏర్పడి పోటీ చేస్తున్నాయని వివరించారు. విద్యాధికుడు, స్థానికుడు, ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి అయిన జి.కోటేశ్వరరావు పోటీ చేస్తున్నారని, గెలిపించాలని కోరారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెబుతున్న డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల అభివృద్ధి కాదు. అరాచకాలు పెరిగిపోయాయని చెప్పారు. బాప్టిస్టు చర్చి ఆధ్వర్యాన నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బాప్టిస్టు సంఘ పాస్టర్ రెవరెండ్ కొమ్ము నిక్సన్ ఆండ్రూస్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ రెడ్డిబోయిన మోజెస్, కార్యదర్శి వినుకొండ ఇమ్మానుయేల్, సంయుక్త కార్యదర్శి బూదాల విక్టర్ జోసఫ్, కోశాధికారి దారివేముల ఏలియాబాబు, సంయుక్త కోశాధికారి కటికల కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వజ్రయ్య ప్రచారం

ప్రజాశక్తి - చందర్లపాడు : చందర్లపాడు మండలంలో ఇండియా వేదిక బలపరిచిన నందిగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. బొబ్బెళ్లపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఉదయం 7 గంటల నుంచి బొబ్బెలపాడు గ్రామంలో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో నందిగామ అసెంబ్లీ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వేల్పుల శివకృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సీనియర్ నాయకులు సుడిగాలి పర్యటన చేసి హస్తం గుర్తుపై ఓటు వేసి విజయవాడ పార్లమెంటు అభ్యర్థి వల్లూరి బార్గవ్, నందిగామ నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి మందా వజ్రయ్య గెలిపించాలని కోరారు.

కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : పెన్షన్ల పంపిణీపై జగన్ ప్రభుత్వం పన్నిన పన్నాగం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర కష్టాలు పడుతున్నారని నందిగామ అసెంబ్లీ కూటమి అభ్యర్థి తంగిరాల ఆరోపించారు. ఆదివారం నందిగామ శివారు హనుమంతపాలెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశపారపర్యంగా తాతముత్తాతలు ఇచ్చిన ఆస్తుల తాలుకా పాస్‌పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేయించుకుని ఆస్తి పత్రాలను జిరాక్స్ కాఫీలుగా మార్చడం దుర్మార్గమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతులకు ఎలాంటి రక్షణ ఉండదని తెలిపారు. ఈసారి జగన్ గెలిస్తే ప్రభుత్వ ఆస్తులను, సచివాలయాన్ని తనఖా పెట్టినట్లు రైతుల భూములను కూడా తాకట్టు పెడతారని తెలిపారు. అసెంబ్లీకి తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

'ఎన్‌డిఎతోనే యువతకు ఉపాధి'

ప్రజాశక్తి - గంపలగూడెం : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం వస్తే యువతకు ఉపాధి కల్పన సాధ్యపడుతుందని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి చావా సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో హాయ్ అన్న ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, వివరించారు. ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఉపాధిలో విఫలమయ్యారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట : ప్రచారంలో భాగంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు గ్రామాలలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం రాత్రి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాతయ్య మాట్లాడుతూ ఎన్నికలలో తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి రాష్ట్రంలో నడుస్తున్న వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు సంబంధించిన భూములను లాక్కోవాలని చూస్తున్నారు దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాం కుటుంబం ప్రచారం

జగ్గయ్యపేట: పట్టణంలోని 30వ వార్డు కనపర్తి నగర్, విజ్ఞాన్ నగర్‌లలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థిగా కేశినేని చిన్నికి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి ఓటు వేయాలని కోరారు.

వైసిపి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి : ఎంఎల్ఎ జగన్మోహనరావు

ప్రజాశక్తి - నందిగామ : ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ఆదివారం చౌటపల్లి, గూడెం మాధవరం, కొడవటికల్లు, పొన్నవల్లి గ్రామాల్లో నందిగామ వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు. చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారు.

సామినేని గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మక్కపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ గ్రామంలోని నాయకులను కలిసి గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాలు గురించి, సమస్యల గురించి తెలుసుకొని, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని సామినేని ఉదయభాను నాయకత్వం బలపరచాలని, రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని వైసిపిని ఆశీర్వదించాలని కరిసే మధు ప్రచారం చేశారు.

ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట శివారు కోలేటి దళితవాడలోని ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలను వివరిస్తూ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలిక పూడి శ్రీనివాసరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో మండల కూటమి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎన్‌టి.వెంకటేశ్వరరావు, నెక్కళపు శ్రీనివాసరావు (డాబా శ్రీను), డాక్టర్ నెక్కళపు కృష్ణ చైతన్య, యువ నాయకులు అనుమోలు శివ బాజీ, వెంగల వెంకటరామయ్య, బీజేపీ నాయకులు లాం కొండలరావు, తెలుగుయువత నాయకులు మేకల నాగారాజు, శ్రీనివాసరావు, కోలేటి లక్ష్మయ్య, కోలేటి వెంకటరావు, కంచర్ల కొండలరావు, మొలుగుమాటి పుల్లయ్య, శీలం నాని పాల్గొన్నారు.

కంచికచర్లలో వైసిపి నాయకుల ప్రచారం

ప్రైజర్ పేట బాప్టిస్ట్ చర్చిలో సమావేశమైన కోటేశ్వరరావు, జెల్లి విల్సన్, తదితరులు (వన్‌టౌన్)

జగ్గయ్యపేటలో ప్రచారం చేస్తున్న శ్రీరాం సతీమణి

నందిగామలో జగన్మోహన్‌రావు ప్రచారం

ప్రచారంలో వజ్రయ్య

నందిగామలో సౌమ్య ప్రచారం

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావుకు మద్దతుగా ఆదివారం కంచికచర్లలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్, హనుమాన్ పేటలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి డాక్టర్ జగన్మోహన్ రావును రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడచిన 5 ఏళ్ల కాలంలో ఎమ్మెల్యే డాక్టర్ జగన్మోహన్‌రావు సహకారంతో కంచికచర్లలో సిసి రోడ్లు, పక్కా డ్రైనేజీ సమస్యలతో పాటు మౌలిక సదుపాయాల కల్పించినట్లు తెలిపారు. వైసిపి హయాంలోనే కంచికచర్ల అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కావాలంటే చిత్తశుద్ధితో పనిచేసే డాక్టర్ జగన్మోహన్ రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమోలు వాసు, దాసరి రాము, ఆదిత్య, శేషం వాసు, గురవయ్య, నారిశెట్టి శ్రీను, దేవిరెడ్డి శ్రీను, పొన్నపల్లి శ్రీను పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల రీడింగ్‌కు సాఫ్ట్‌వేర్ సమస్య

జగ్జీవన్ జ్యోతి పథకం లబ్ధిదారుల్లో ఆందోళన

ప్రజాశక్తి - గుడివాడ రూరల్ : పేద వర్గాలో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ విద్యుత్ పథకం ఈ నెల లబ్ధిదారులకు నిరాశను మిగల్చనుంది. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారులకు ప్రవేశపెట్టిన జగజీవన్ జ్యోతి పథకం ఏప్రిల్‌లో సాంకేతిక సమస్యల కారణంగా వారికి దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. ప్రతి నెల ఒకటి, రెండు తేదిల్లో విద్యుత్ బిల్లులు కొలత (రీడింగ్) తీసే వ్యక్తి ఇంటింటికి వచ్చి బిల్లులు తీసి వినియోగదారులకు అందించేవాడు. ప్రతి విద్యుత్ వినియోగదారుడి విద్యుత్ కొలతల (రీడింగ్) బిల్లులు ఇప్పటికే అందిరికీ అందించారు. కానీ ఈ నెల 6వ తేది కావస్తున్న ఇంకా జీరో విద్యుత్ బిల్లుల వినియోగదారులకు విద్యుత్ వాడకం కొలతలు తీయలేదు. దీంతో ఆ పథకం అర్హులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసంలో వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం విద్యుత్ వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది. నెల మొత్తం తమకు కేటాయించిన 200 యూనిట్ల విద్యుత్ బిల్లులు తీసే వరకు పొదుపుగా వాడుకుంటారు. ఈ మాసం విద్యుత్ వినియోగం నెలాఖరుకు 190 యూనిట్లు ఉంటే బిల్లులు తీసే వరకు 200 యూనిట్లు దాటకుండా పొదుపుగా వాడుకుంటారు. వేసవి కాలంలో ఫ్యాను లేకపోతే ఉక్కపోతకు ఊపిరి ఆడక తప్పని సరి పరిస్థితుల్లో ఫ్యాన్లు వేసుకోవాలి. 6వ తేది వరకు విద్యుత్ బిల్లులు రీడింగ్ తీయ్యకపోవడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగా జరిగి అనేక మంది ఈ పథకం లబ్ధిదారులు నష్టపోయే పరిస్థితి ఉంది. 200 యూనిట్లకు మించి ఒక్క యూనిట్ అదనంగా వినియోగించిన విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ బిల్లులు చెల్లించాలి. అయితే విద్యుత్ బిల్లులు తీసే యంత్రంలో సాఫ్ట్‌వేర్ సమస్య వల్ల బిల్లుల (కొలత) రీడింగ్ ఆలస్యం అవడంతో అనేక మంది పై విద్యుత్ వినియోగభారం పడుతుంది. దీంతో ప్రభుత్వం వారికి ఇచ్చిన సబ్సిడీ ఆగిపోతుంది. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈని ప్రజాశక్తి వివరణ కోరగా సాఫ్ట్‌వేర్ సమస్య వల్ల బిల్లుల కొలతలు (రీడింగ్) తీయ్యలేదని లబ్ధిదారులు నష్టపోకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశామన్నారు. సోమవారం నుంచి విద్యుత్ బిల్లులు తీయ్యడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అభాండాలు వేయడం తగదు

జగ్గయ్యపేట : పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న వెంకట సన్నీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అధికారులు మూసివేస్తే దాన్ని వైసీపీపై నెట్టడం ఎంతవరకు సమంజసమని యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ అన్నారు. ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో భవాని ప్రసాద్ మాట్లాడుతూ వెంకట సన్నీ హాస్పిటల్‌పై అనేక సందేహాలు వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా హాస్పటల్‌ను నడిపించడం చట్టరీత్యా నేరమనే విషయం ఆసుపత్రి యజమాని వీర కృష్ణకు తెలియదా అని ప్రశ్నించారు. తానేదో పార్టీ మారాడని అందుకే తన ఆసుపత్రిని మూసి వేయించారని వైసిపిపై అబండాలు వేయడం తగదని అన్నారు. పెనుగంచిప్రోలు అమ్మవారి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీల్లో చేరికలు

ప్రజాశక్తి మోపిదేవి : వనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలంలో కూటమికి ఆదివారం భారీ నష్టం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి జనసేన పార్టీల నుంచి వైసీపీలో కొనసాగుతున్న వరస చేరికలు కూటమి నేతలను కలవరానికి గురిచేస్తున్నాయి. మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామంలో టిడిపి వార్డు నెంబర్ ఆరుంబాక పోతురాజు అతనితోపాటు టిడిపి జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి 20 కుటుంబాలు వారు చేరారు. అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణ గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

వైసిపిలో...

ప్రజాశక్తి- నందిగామ : "మన నందిగామ-మన మేనిఫెస్టో" లో.... నందిగామ, కంచికచర్లలలో కాపు కళ్యాణ మండపాలు ఏర్పాటు చేస్తామని... ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ... జనసేన నాయకులు కాపు నాయకులు కర్రి రమేష్ ఆదివారం ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ సమక్షంలో వైసీపీలో చేరారు. నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ప్రము ఖ కాపు నేత, జనసేన నాయకులు కర్రి రమేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

టిడిపిలో...

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామానికి చెందిన ప్రస్తుత ఎఎంసి డైరెక్టర్, మంగొల్లు గ్రామ మాజీ సర్పంచ్ అయిన యాదవ సామాజిక వర్గానికి చెందిన కాకనబోయిన పాండురంగారావు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ గ్రామంలో అధికార వైఎస్ఆర్ పార్టీకి చెందిన చెడపొంగు రాకేష్ ఆదివారం వైయస్సార్ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం

రాజస్థానీయులతో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో జైనులను గుర్తించి వారికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఏపీ జైన్ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్ కొఠారి ఆధ్వర్యంలో రాజస్థానీయుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆసిఫ్ మాట్లాడుతూ జైనులను గుర్తించి వారికి ప్రత్యేకంగా దేశంలోనే మొదటిగా ఏపీ జైన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జైనులు ఇతర రాజస్థానీయులు విజయవాడ నగరంలో అనేక దశాబ్దాలుగా స్థిర నివాసం ఏర్పరచుకొని అన్నదమ్ముల్లా జీవిస్తున్నారన్నారు. ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేత మాట్లాడుతూ తన తండ్రి నాని పదేళ్లగా ఎంపీగా ఉంటూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో సుమారు ఎనిమిది వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఏపీ జైన్ కార్పొరేషన్

మాట్లాడుతున్న ఆసిఫ్

ఛైర్మన్ మనోజ్‌కొఠారి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని జైన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి తమను గౌరవించిన జగన్‌కు తామందరం అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట కార్పొరేషన్ ఛైర్మన్ బండి పుణ్యశీల, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్, కార్పొరేటర్లు మండేపూడి ఛటర్జీ, తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోపై అవగాహన కల్పించాలి : బెన్నీ

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : జగన్మోహన్ రెడ్డి ఏం చేస్తారు అని ఒక క్యాలెండర్ రూపంలో మేనిఫెస్టోలో 2024లో పొందుపరిచారని వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జాన్ బెన్నీ లింగం అన్నారు. మండలం వైసిపి ఎలక్షన్ కార్యాలయం వద్ద ఆదివారం కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో పెట్టినట్టుగా అన్ని నెరవేర్చటమే గాక మేనిఫెస్టోలో లేనివి కూడా ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మనం ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినా మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ ఉండాలంటే తప్పనిసరిగా జగన్మోహన్ రెడ్డి సీఎంగాఉండాలని. వైద్య రంగంలో ఆయన మంచి మార్పులు తీసుకొచ్చి ప్రజలకు ఆరోజు ఆరోగ్యంశ్రీ పేరున ఈరోజు 25 లక్షల రూపాయలు వ్యాధి కలిగిన వారికి

వర్తించలాగేనా ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి గుడ్లవల్లేరు మండల ఇంచార్జ్ పాలేటి చంటి మండల అధ్యక్షులు సాయన రవి, బూత్ కమిటీ కన్వీనర్ నాగు, కేడీసీసి బ్యాంక్ డైరెక్టర్ సుజాత వ్యవసాయం మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ ప్రభాకర్, మండల యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు రోడ్ షో

ప్రజాశక్తి - బంటుమిల్లి :

మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు పెద్దతుమ్ముడి మలపరాజుగూడెం రామవరపుమోడి బంటుమిల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటిమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు కష్టాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశట్టి నాగేశ్వరావు పొదలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మార్క్స్ జయంతి

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఐ తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్ల మార్క్స్ 206వ జయంతిని ఆపార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మార్క్స్ చిత్ర పటానికి పూల మాలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్మికుల కోసం, వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన కారల్ మార్క్స్ మాటలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని, కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు జరపడానికి తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో సిపిఐ నాయకులు ఎస్ కె. నాగుల్ మీరా, మాలపాటి ఉదయ్, తూము కష్ణయ్య, సుభాని, బాణాల ఆశోక్, పాలకుర్తి సునీల్, యాకూబ్, హసన్, నరసింహా రావు, బత్తుల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - ఇబ్రహింపట్నం: ఇబ్రహీంపట్నం లో బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎన్డీఏ కూటమి మైలవరం టిడిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం మైలవరం శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ బ్రాహ్మణ జాతి ధర్మం అనే పదాన్ని వదలక పోవడం వల్ల నేడు ఆర్థికంగా ఎన్నో కోల్పోతున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదుకి వేద మంత్రోచ్చరణాలతో ఘన స్వాగతం పలికారు.

పేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట గ్రామంలో ఆర్యవైశ్యులలో ఐదు పేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 10,000 చొప్పున ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి కులాలకు అతీతంగా ఆర్థిక ఇబ్బందిని గమనించి

వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు మోహనరావు, కంభంపాటి బద్రి, అనుమోలు శివ బాజీ, గంధం భాస్కరరావు, కుక్కడపు రాము, నెక్కలపు శ్రీను, జూలూరు రాంబాబు, ప్రభాకరరావు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న కాంతి రాణా టాటా

**ప్రజాశక్తి - వన్‌టౌన్ : **శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను సీనియర్ పోలీస్ అధికారి కాంతి రాణా టాటా ఆదివారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

వ్యక్తులపై క్రిమినల్ కేసు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

పొలిటికల్ ర్యాలీలో ప్రజాశాంతికి భంగం కలిగించి దుశ్చర్యలకు పాల్పడిన చెన్నారెడ్డి మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోవింద్ తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన రెడ్డిగూడెం మండలం, తాటిగూడెం ప్రధాన రహదారిపై రాజకీయ పార్టీ ప్రచారంలో భాగంగా కొంతమంది యువకులు ట్రాక్టర్‌లతో రోడ్డపైకి వచ్చి ప్రజలను భయ బ్రాంతులకు గురిచేసే విధంగా చక్కర్లు కొడుతూ, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేసి నిబంధనలను అతిక్రమించి విధుల్లో ఉన్న పోలీస్ వారిపై కూడా దురుసుగా ప్రవర్తించారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బొల్లారెడ్డి చెన్నారెడ్డి మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిని చట్ట ప్రకారం కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు. అంతే కాకుండా అట్టి వ్యక్తులపై భవిష్యత్తులో అటువంటి చర్యలు పునరావృతం కాకుండా నిఘా ఉంచడం జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే షీట్‌ను కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు వారు తమ తమ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫైర్ క్రాకర్స్ వంటి మందు గుండు సామాగ్రి వినియోగించకుండా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుండా ఒక క్రమ పద్ధతిలో మాత్రమే తమ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించామన్నారు. నిబంధనలు అతిక్రమించి ప్రవర్తించేవారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఎయిర్ బిఎన్‌బి నూతన ఐకాన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ప్రముఖ ఆదిత్య రంగ సంస్థ ఎయిర్ బిఎన్‌బి నూతన ఐకాన్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని సంస్థ జనరల్ మేనేజర్ అమన్‌ప్రీత్ బజాజ్ తెలిపారు. నగరంలోని ఎయిర్ బిఎన్‌బి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిత్య రంగంలో తమ సంస్థ ముందుందని ఎప్పటికపుడు వినియోగదారులకు నూతన పర్యాటక ప్రాంతాల గురించి తెలియచేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ లాంచ్ సందర్భంగా ప్రత్యేక ప్రచారం కోసం జాన్వి కపూర్‌ను భాగస్వామిగా చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వీరికోసం వివరాలను అందించేందుకు నూతన ఐకాన్లు తోడ్పడతాయని తెలిపారు.

ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలి

రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ సమరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బాధ్యత గల పౌరునిగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రైడ్ ఫర్‌డెమోక్రసీ అనే థీమ్‌తో ఓటు ప్రాధాన్యతను తెలియచేసేలా ఆదివారం సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయిదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలు దేశ భవిష్యత్తుకు ఎంతో ప్రాధాన్యత గలవని తెలుసుకోవాలన్నారు. ఓటు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఓటు మద్యానికో, డబ్బుకో, మరో దానికో అమ్ముకోకూడదని అన్నారు. ఓటు వినియోగంలో నిర్లిప్తత పనికిరాదని, నిర్లిప్తత అనేది ఎంతో ప్రమాదకరమైనదన్నారు. ముఖ్యంగా పట్టణంలో ఉన్నవారు ఓటు హక్కు వినియోగంలో

నిర్లిప్తత కలిగి ఉంటున్నారని ఇటువంటి ధోరణి అసలైన ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. ఓటు విలువ అనేది మన బతుకులకు ముడిపడి ఉందని తెలుసుకోవాలన్నారు. బాధ్యత గల పౌరులుగా ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో 150 మంది సైక్లిస్టులు పాల్గొనగా రొటేరియన్లు, డాక్టర్లు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, మహిళామణులు, పాల్గొన్నారు.

భవానీపురంలో రామ్‌రాజ్ కాటన్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక భవానీపురంలోని స్వాతి రోడ్‌లో రామ్ రాజ్ కాటన్ కంపెనీ నూతన షోరూమ్‌ను ఆదివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికార్ కె.ఎస్.రామారావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు పేరెన్నిక గన్న రామ్ రాజ్ కాటన్ ఎంతో విశిష్టమైందని కొనియాడారు. తాను కూడా గతంలో శ్రీశైలం దేవస్థానం ఈవోగా పనిచేసిన నాటి నుంచి నేటి వరకు దేవస్థానం విధుల్లో ఎల్లప్పుడూ రామరాజ్ కాటన్ దుస్తులనే ధరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు మాట్లాడుతూ రామ్‌రాజ్ కాటన్ దుస్తులు ఎంతో హుందాగా ఉంటాయని అన్నారు. దేశంలోని దుస్తుల మార్కెట్లో రామ్‌రాజ్ కాటన్ ఒక మంచి బ్రాండ్‌గా నిలిచిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భవానీపురం ప్రాంతంలో రామ్ రాజ్ కాటన్

రామ్‌రాజ్ కాటన్ షోరూం ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న దుర్గగుడి ఇఒ రామారావు తదితరులు

షోరూమ్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. రామ్ రాజ్ కాటన్ ఫౌండర్ అండ్ చైర్మన్ కె.ఆర్. నాగరాజన్ ఆహుతులకు స్వాగతం పలికారు. మొదటి సేల్‌ను పాపులర్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి విజయ్ కుమార్ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షోరూమ్ ఆదివారం ఉదయం ఎం.జి.రోడ్డులో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఆభరణాలను అందించడంలో మలబార్ సంస్థ ప్రముఖంగా ఉందని తెలిపారు. గతంలోనే మలబార్ షోరూమ్ విజయవాడ నగరంలో ఉందని, అయితే అత్యాధునికంగా ఆధునీకరించి నూతన షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ అత్యంత ఆధునికంగా, ఆకర్షణీయంగా విజయవాడ షోరూమ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. విశాలమైన ప్రదేశంతో విస్తారమైన ఆభరణాల సేకరణను కలిగిఉందని తెలిపారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేకమైన బ్రాండ్ మైన్ డైమండ్ జ్యూయలరీ, ఎరా అన్ కట్ జ్యూయలరీ, ఎథిక్స్ హ్యాండ్ కట్ జ్యూయలరీ

షోరూం ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్, దుర్గ, తదితరులు

ఆభరణాలు ప్రదర్శనగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అక్షయ తృతీయ సందర్భంగా కూడా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, షోరూమ్ ఉద్యోగులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం : ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - నందిగామ : జరిగిన అభివృద్ధితోపాటు, రాబోయే ఐదు సంవత్సరాలకు జరగాల్సిన అభివృద్ధికి ప్రణాళికలు రచించి, అన్ని వర్గాల ప్రజలకు అండ దండగా ఉంటామని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మన నందిగామ మన మేనిఫెస్టోను వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విడుదల చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు మరోసారి గెలవబోతున్నారని అన్నారు. ఈ తరుణంలో రానున్న ఐదేళ్లలో మొండితోక జగన్ మోహన్‌రావు నియోజకవర్గ ప్రజలకు ఏమేమి చేయబోతున్నారో నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేస్తారో అనేది ఈ మేనిఫెస్టోలో పొందుపరిచామని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ తెలిపారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో రైతులను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు నాలుగు కొత్త మోటర్లు ఏర్పాటు చేయడం, వెంకటమ్మ కట్ట ఎత్తిపోతల పథకం గుడిమెట్ల పేజ్ త్రీ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కషి చేస్తామని చెప్పారు. కృష్ణానది నుండి వేర్వేరు పైప్‌లైన్ల ద్వారా కంచికచర్ల, వీరులపాడు మండలాలకు ఇంటింటికి రక్షిత మంచినీటి పథకం, నందిగామ పట్టణంలో

నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని నందిగామ వైద్య కళాశాలగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పట్టణంలోని అనాసాగరం నుంచి అంబారుపేట బైపాస్ వై జంక్షన్ వరకు ఉన్న రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసి... డివైడర్లు సెంట్రల్ లైటింగ్ గ్రీనరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చందర్లపాడు – కంచికచర్ల మండలాల పరిధిలో కష్ణ నదిలో ప్రత్యేకంగా పాయలు ఏర్పాటు చేసి ఎత్తిపోతల పథకాల నిర్వహణకు సరిపడా కృష్ణా జిల్లాలను మళ్లించనున్నట్లు తెలిపారు.

శామ్‌సంగ్ సమ్మర్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతిపెద్ద ఎలక్ట్రానిక్ బ్రాండ్ సంస్థ శామ్‌సంగ్ వేసవి సందర్భంగా సమ్మర్ సేల్ ' ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ' సేల్‌ను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె. థామస్ తెలిపారు. ఈసందర్భంగా ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఆయన మాట్లాడుతూ శామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌లలో వేసవి సమ్మర్ సేల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎంపికచేసిన టాబ్లెట్, ఉపకరణాలు, వివిధ మోడల్స్‌పై 77 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. గాలక్సీ ఎస్ సిరీస్, జెడ్ సిరీస్, ఎ సిరిస్ స్మార్ట్‌ఫోన్లపై 64 శాతం వరకు తగ్గంపు ఇస్తున్నామన్నారు. ఎంపికచేసిన రిఫ్రిజిరేటర్‌లతో సహా డిజిటల్ ఉపకరణాలపై 48 శాతం వరకు తగ్గింపు, ఎంపిక చేయబడిన కన్వర్టబుల్, విండ్ ఫ్రీ టీఎం ఏసీలపై 47 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూ ఎల్ఈడీ, క్యూఎల్ఈడీ, 4కె హెచ్‌డి టీవీలపై 43 శాతం వరకు తగ్గింపు ఉంటుందని తెలిపారు.

తనిష్క్‌లో అక్షయ తృతీయ ప్రత్యేక కలెక్షన్స్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అక్షయ తృతీయ సందర్భంగా నగరంలోని తనిష్క్ షోరూమ్‌లో ప్రత్యేక ఆభరణాల కలెక్షన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు షోరూమ్ ప్రతినిధి కె.ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని తనిష్క్ షోరూమ్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. ఆధునాతమైన ఫైన్ జ్యూయలరీ బ్రాండ్‌లలో ఒకటైన మి బై తనిష్క్ పేరుతో ప్రత్యేక ఆభరణాలను ప్రదర్శనగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సంప్రదాయ జ్యూయలరీతో పాటు అన్ని రకాలైన ఆభరణాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా 22 క్యారెట్ రేడియంట్ గోల్డ్‌తో రూపొందించిన ఆభరణాలు వివిధ రకాలైన డిజైన్లలో లభ్యమవుతాయని తెలిపారు.

ప్రస్థాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

విజయవాడ : ప్రస్థాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్ఫూర్తి కుటుంబం యోగా ఇన్స్టక్టర్ శ్రీ ప్రభాకర్ అన్నారు. స్ఫూర్తి కుటుంబం, ఆంధ్రప్రదేశ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ప్రతి ఆదివారం లాగా యోగ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సెయింట్, పూర్ణ గురువులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి గురుదేవులు అనుగ్రహించిన 'ఆసన ప్రాణాయామ యోగ ప్రక్రియ' (ప్రస్థాన సాధన)లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నిరంతరం యోగ సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. హిస్టరీ అధ్యాపకులు శ్రీ సైదా రెడ్డి ధ్యాన మనో ప్రస్థానం గురించి చాలా చక్కగా వివరించారు. ధ్యాన మనో ప్రస్థానం ద్వారా మనస్సులో మంచి మార్పులు తెచ్చుకొని దానిని మన ఆధీనంలో ఉంచుకోవచ్చని చెప్పారు. ఈ శిక్షణలో 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబం ఎపి ట్రస్టీ చొప్పరపు నారాయణరావు, గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, గుణశేఖర్, మాధవ, స్ఫూర్తికుటుంబ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.